మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

- యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి
- గిరిజనుల విశ్వాసాలకు ఆటంకం కలగొద్దు
- అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ

ప్రజాశక్తి హైదరాబాద్ బ్యూరో

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు. మేడారం జాతర నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీతక్క, ఎంపి బలరాం నాయక్ తదితరులతో కలిసి వివిధ నిర్మాణ పనులను పరిశీలించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనలకు అనుగుణంగా ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

వివిధ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రులు

రోడ్ల నిర్మాణ పనులు, డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పనిచేయాలన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రయాణంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కోట్లాది మంది భక్తివిశ్వాసాలతో ముడిపడిఉన్న ఈ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేస్తామన్నారు.

కోట్లాది యాత్రికులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివద్ధి పనులను,జంపన్న వాగు, స్తూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను పరిశీలించారు. జంపన్న వాగు అభివద్ధి , సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు

మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో చేపడుతున్నామని చెప్పారు రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోందని భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజు, ఆర్ అండ్ బి ఇఎన్‌సి మోహన్ నాయిక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్, మండల మాజీ అద్యక్షులు జాలపు అనంత రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఇవిఎంల తనిఖీ కోసం దరఖాస్తు రాలేదు

- తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఇవిఎంలు) కాలిపోయిన మెమరీ / మైక్రో కంట్రోలర్‌ను తనిఖీ చేసి ధృవీకరించాలంటూ అర్హులైన అభ్యర్థుల నుంచి ఏ ఒక్క దరఖాస్తు అందలేదని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల ప్రకటన అనంతరం, వరుసగా మూడో స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కోరినపక్షంలో, మొత్తం ఇవిఎంలలో ఐదు శాతం వరకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్‌లను తయారీ సంస్థల ఇంజినీర్ల బృందం ద్వారా తనిఖీ చేసి ధృవీకరించే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం ఫలితాల తేదీ నుంచి ఏడు రోజులలోపు రాతపూర్వకంగా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని వివరించారు. దరఖాస్తులు రాని నేపథ్యంలో కేంద్రం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.

శివ్‌నాడార్‌లో సోషల్ సైన్సెస్‌లో బిఎ ప్రోగ్రాం

హైదరాబాద్ : శివ్ నాడార్ యూనివర్శిటీ ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో దేశంలోనే మొట్టమొదటి సారి ఇంటర్ డిసిప్లినరి హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో మొదటి బిఎ (పరిశోధన) కోర్సును ప్రారంభించినట్లు ఆ సంస్థ తెలిపింది. చురుకైన, సానుభూతిగల, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న గ్రాడ్యుయేట్లను సిద్ధం చేయడానికి మొదటిసారి నాలుగేళ్ల ప్రోగ్రాం రూపొందించబడిందని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. హెరిటేజ్, హిస్టారికల్ స్టడీస్ లేదా సొసైటీ, కల్చర్ అండ్ టెక్నాలజీ వంటి మూడు ప్రత్యేకతల్లో విద్యార్థులు ఒకటి ఎంచుకోవడానికి ముందు నేచురల్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, జియో-పాలిటిక్స్, బిజినెస్, ఇతర డొమైన్స్‌లో ఎద్దైనా ఒక్క దానిని తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది.

నియామక పత్రాలను పరిశీలిస్తున్న మహేశ్ కుమార్

సమాజసేవలో భాగం కండి

- విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి
- టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్యులుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న డాక్టర్లు సమాజసేవలోనూ భాగం కావాలని టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టిపిసిసి డాక్టర్ సెల్ రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. రాష్ట్ర చైర్మన్, ప్రధాన కార్యదర్శి, ఐదు జిల్లాల చైర్మన్లు, ఇతర కీలక పదవులకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. మిగిలిన రాష్ట్ర, జిల్లా కమిటీల్లో మిగిలిన నియామకలను త్వరలో ప్రకటించనున్నట్టు తెలిపారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే నాణ్యత పెరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి పెద్ద సంఖ్యలో డాక్టర్లు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మెరుగైన ప్రజారోగ్యం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. డాక్టర్ల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్టు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించడానికి వైద్యులు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. టిపిసిసి మెడికల్ అండ్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ కమిటీల నియామకం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసే దిశలో ఒక మంచి నిర్ణయమని తెలిపారు. వైద్యరంగంలో నిర్మాణాత్మక ఆలోచనలతో పని చేయడానికి అవకాశమిచ్చినందుకు మహేశ్ కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సలహాలు, సూచనలతో వైద్యరంగంలోని అన్ని విభాగాల సిబ్బంది సంక్షేమం కోసం త్వరలోనే ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. తనను ప్రోత్సహిస్తున్న వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.

భవిష్యత్ ప్రగతికి విద్యే మార్గం

- తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో బిసిల అభివృద్ధిపై ప్రత్యేక అజెండా : మంత్రి పొన్నం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భవిష్యత్ ప్రగతికి విద్యే మార్గమని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తమ శాఖలో దానికి తగు ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్ -2047 పాలసీని రూపొందించబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిల అభివృద్ధిపై అందులో ప్రత్యేక అజెండాగా చర్చించబోతున్నామని వివరించారు. రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతులు 56 శాతంగా ఉన్నారని చెప్పారు. వారి సామాజిక ఆర్థిక పురోగతి తెలంగాణకు కీలకమైందని గుర్తు చేశారు. బిసిలు విద్యాపరంగా, ఆర్థికంగా స్వతంత్రంగా, సామాజికంగా సాధికారత సాధించాలని ఆకాంక్షించారు. ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధితో రాష్ట్ర వృద్ధికి చోదకంగా మారాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారు పోటీతత్వాన్ని ఎదుర్కొనేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. విద్య అనేది మానవ మూలధనమని పొన్నం ఈ సందర్భంగా చెప్పారు. అందువల్ల నిరంతరం నాణ్యమైన అభ్యాసం ద్వారా విద్యా ప్రమాణాలను బలోపేతం చేస్తామని హామీనిచ్చారు. రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యుత్తమ కేంద్రాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఉన్నత పాఠశాల నుంచే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వ్యవస్థాపకతను పరిచయం చేస్తామని తెలిపారు. సమీక్షా సమావేశంలో బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, గురుకుల సెక్రెటరీ సైదులు, బిసి సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అలోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన జర్మనీ ఎస్‌డిపి బృందం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అసెంబ్లీ భవనంలో జర్మనీ దేశ అధికార సోషల్ డెమొక్రటిక్ పార్టీ (ఎస్‌డిపి) ప్రతినిధుల బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన జర్మనీ ఎస్‌డిపి సెక్రటరీ జనరల్ సబీనా ఫెండరీచ్, ఆసియా- పసిఫిక్ హెడ్ మైక్రో గుంథర్, ఇండియా డైరెక్టర్ క్రిస్టోఫ్ పి మోర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, శాసనసభ కార్యదర్శి డాక్టర్ వి నరసింహాచార్యులు, అధికారులు ఈ మర్యాదపూర్వక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 2014లో నూతనంగా ఏర్పడిందని జర్మన్ బృందానికి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ, శాసనమండలి ఉన్నాయని తెలిపారు. శాసనసభలో 119 మంది, శాసనమండలిలో 40 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. శాసనసభ సభ్యులను ఎన్నికల ద్వారా ప్రజలు నేరుగా ఎన్నుకుంటారని వివరించారు. తెలంగాణ శాసనసభలో చర్చలు అర్థవంతంగా జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధిలో ముందున్నదని గుర్తుచేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి అవకాశం ఉండడంతో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నదని వివరించారు. ఈ సందర్భంగా జర్మనీ బృంద సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

స్పీకర్‌కు పూష్పగుచ్ఛం అందజేస్తున్న జర్మనీ బృందం

అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన మెడికల్ టీం

మహిళ గర్భసంచి నుంచి భారీ కణితి తొలగింపు

- తార్నాక మై హెల్త్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహిళ గర్భసంచి నుంచి నాలుగున్నర కేజీల బరువున్న భారీ కణితిని తొలగించి ఆ మహిళకు మై హెల్త్ హాస్పిటల్ వైద్యబృందం పునర్జన్మ ప్రసాదించింది. తార్నాకకు చెందిన 52 ఏళ్ల మహిళ ఎంతో కాలంగా గర్భసంచిలో కణితితో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ ఆస్పత్రులకు వెళ్లినా ఫలితం లేకపోయింది. తార్నాక మై హెల్త్ హాస్పిటల్ గురించి తెలుసుకుని సీనియర్ గైనకాలజిస్టు డా. శ్వేతారెడ్డిని ఆమె సంప్రదించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యబృందం గర్భసంచిలో నాలుగున్నర కిలోల భారీ కణితి ఉన్నట్టు గుర్తించింది. పేషెంట్‌కు అవగహన కల్పించిన డా. శ్వేతారెడ్డి.. విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. భారీ కణితిని బయటకు తీశారు. కోలుకున్న తర్వాత ఆ మహిళ మాట్లాడుతూ, "గర్భసంచిలో కణితి ఉన్నట్టు తెలిసినా ధైర్యం సరిపోక ఆపరేషన్‌కు నిరాకరించా. డా శ్వేతారెడ్డి ధైర్యం చెప్పి కాపాడారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నా.." అని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నేను, సుధీర్ కుమార్ దేవకి తండ్రి డి.హరి నారాయణ గుప్తా, నివాసం: 5-3-110, పద్మావతి కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్-500092లోని వారి ఫోలియో నెం.002670 మరియు యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క సెక్యూరిటీలు మరియు వరుస నెంబర్లను కలిగియున్న రూ.10/- ముఖ విలువ కలిగిన 138400 షేర్లకు సంబంధించిన షేర్ సర్టిఫికెట్లు పోయినవి/ తప్పిపోయినవి.

వాటాదారు పేరు	ఫోలియో నెం.	సర్టిఫికేట్ నెం.	వరుస సంఖ్యలు	వాటాల సంఖ్యలు
యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్	002670	61362	5112601 - 5192000	79400
		61415	82901 - 83900	1000
		61417	4849601 - 4907600	58000

ఈ తేదీ తర్వాత ఇకపై పైన పేర్కొన్న షేర్ సర్టిఫికెట్‌లతో వ్యవహరించవద్దని ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము, ఎవరైనా బదిలీ డీడ్‌తో పాటు ఈ సర్టిఫికెట్లను కలిగిఉంటే యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్, 503-బి, మహేశ్వరి ఛాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, టెల్ నెం.9948351116 వద్ద కంపెనీ వారిని సంప్రదించండి మరియు దీనివలన కలిగే ఏదైనా నష్టానికి కంపెనీ బాధ్యత వహించదు. ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజుల్లోపు కంపెనీకి ఎటువంటి అభ్యంతరం అందకపోతే, నాకు నకిలీ సర్టిఫికెట్లను జారీచేయడానికి కంపెనీ ముందుకు సాగుతుంది.

సం/-
సుధీర్ కుమార్ దేవకి
షేర్‌హోల్డర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ : 28-11-2025

బహిరంగ ప్రకటన

నేను, అమర్నాథ్ దేవకి తండ్రి లేట్ డి.ప్రభాకర్ చెట్టి, నివాసం: 6-3-1237/ఏ/108, సేథి టవర్స్, రాజ్ భవన్ రోడ్, హైదరాబాద్-500082లోని వారు ఫోలియో నెం.002669 మరియు యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క సెక్యూరిటీలు మరియు వరుస నెంబర్లను కలిగియున్న రూ.10/- ముఖ విలువ కలిగిన 171100 షేర్లకు సంబంధించిన షేర్ సర్టిఫికెట్లు పోయినవి/ తప్పిపోయినవి.

వాటాదారు పేరు	ఫోలియో నెం.	సర్టిఫికేట్ నెం.	వరుస సంఖ్యలు	వాటాల సంఖ్యలు
యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్	002669	61515	73551 - 74050	500
		61435	84001 - 2315000	14900
		61516	2323301 - 2323500	200
		61450	2329601 - 2344500	6000
		61478	2350001 - 2350500	500
		61462	2351601 - 2602000	4900
		61493	3085501 - 3086500	1000
		61464	3091101 - 3093500	800
		61495	3099501 - 3103500	3000
		61467	3103601 - 3110500	1200
		61496	3110501 - 3112000	1500
		61468	3112101 - 3112500	400
		61497	3112501 - 3116000	3500
		61470	3214501 - 3216000	1000
		61501	3224501 - 3278500	10000
		61483	3318501 - 3367900	36400
		61473	3377901 - 3378900	1000
		61518	3705101 - 3705800	200
		61474	4288101 - 4326800	38700
		61519	4476601 - 4500000	23400
		61504	4611601 - 4647000	22000

ఈ తేదీ తర్వాత ఇకపై పైన పేర్కొన్న షేర్ సర్టిఫికెట్‌లతో వ్యవహరించవద్దని ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము, ఎవరైనా బదిలీ డీడ్‌తో పాటు ఈ సర్టిఫికెట్లను కలిగి ఉంటే యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్, 503బి, మహేశ్వరి ఛాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, టెల్ నెం.9948351116 వద్ద కంపెనీ వారిని సంప్రదించండి మరియు దీనివలన కలిగే ఏదైనా నష్టానికి కంపెనీ బాధ్యత వహించదు. ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజుల్లోపు కంపెనీకి ఎటువంటి అభ్యంతరం అందకపోతే, నాకు నకిలీ సర్టిఫికెట్లను జారీచేయడానికి కంపెనీ ముందుకు సాగుతుంది.

సం/-
అమర్నాథ్ దేవకి
షేర్‌హోల్డర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ : 28-11-2025

రక్షణ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

- అమ్మాయిల హాస్టళ్లకు ఎంబిబిఎస్ డాక్టర్‌ను కేటాయించాలి : శిల్ప
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్‌గా మమత ఎన్నిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అమ్మాయిల రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి, ఆరోగ్య పర్యవేక్షణకు ఎంబిబిఎస్ డాక్టర్‌ను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు శిల్ప డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ శుక్రవారం ముగిసింది. ఈ కన్వెన్షన్‌లో 12 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్‌గా మమతను ఎన్నుకున్నారు. మరో 11 మంది కో కన్వీనర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శిల్ప మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం ఉందని, దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అమ్మాయిలకు రక్షణ కల్పించేలా తెచ్చిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే జీఎస్ క్యాష్ (జండర్ సెన్సిటైజేషన్ సెక్సువల్ హరాస్‌మెంట్ కమిటీలు) అనేవి కేవలం సెంట్రల్ యూనివర్సిటీలో మాత్రమే ఉన్నాయని, వాటిని అన్ని యూనివర్సిటీల్లో, కళాశాలల్లో కూడా వేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి బదులుగా మనుస్మృతిని అమలు చేయాలని చూస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను తీసేసే ప్రయత్నం చేస్తున్నారని, యూనివర్సిటీల్లో ఎల్ఒసిఎఫ్ పేరుతో ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని చెప్పారు. విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థినులు పోరాటం చేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శిల్ప

రాష్ట్రంలో విద్యారంగానికి ఇప్పటివరకు కూడా విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని వెంటనే మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. అధికారులు కళాశాలలో అదేవిధంగా యూనివర్సిటీలల్లో తక్షణమే తనిఖీ చేసి అక్కడున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రజనీకాంత్, నాగరాజు, నాయకులు పూజ, దీపిక, రమ్య, కావ్య, సుమ, జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, నగర కార్యదర్శి ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ప్రదర్శనకు విశేష స్పందన

హైదరాబాద్ బ్యూరో

నగరంలోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభించిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ఈ నెల 25 నుండి మూడు రోజులపాటు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దీన్ని విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వివిధ దేశాల నుండి 50,000 పైగా సందర్శకులు వచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి పౌల్ట్రీ రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఫారం జి
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము
వివిఆర్ కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వద్ద స్టీమ్ కోల్ యొక్క ట్రేడింగ్‌లో నిర్వహణ
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మానప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ సబ్ రెగ్యులేషన్ (1) & (4ఎ) క్రింద)
సవరణ
27 నవంబర్ 2025 తేదీన ప్రజాశక్తి ఏపి ఎడిషన్‌లో కాలం నెం. 15లోని తేది 25 జనవరి 2026గా తప్పుగా ప్రచురించడమైనది. కావున కాలం నెం. 15ను 25 ఫిబ్రవరి 2026గా చదువుకోనవలెను. మిగిలినవి యధాతదముగా ఉంటాయి.
సం/- సిఏ ఇమ్మనేని చైతన్య కిరణ్, రిజల్యూషన్ ప్రొఫెషనల్

మహారాజశ్రీ జడ్జి ఫ్యామిలీ కోర్టు విజయనగరం
FCOP NO : 11/2024

Between :
శ్రీమతి మండా మాధవి .....పిటీషనర్
And :
శ్రీ వారణాసి విజయ్‌కుమార్ .....రెస్పాండెంట్

నోటీసు

వారణాసి విజయ్ కుమార్ S/o లేటు ప్రసాదరావు, M/o వారణాసి రమ, ఫ్లాట్ నెం.303, H.No. 2-2-617/237/D తిరుమల పద్మావతి అపార్ట్‌మెంట్స్, శ్రీనివాసనగర్, సెంట్రల్ ఎక్సైజ్ కోలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.

పై నెంబరు పిటిషన్‌లో మీరు ప్రతివాదిగా వుండి పై నెంబరు గల పిటిషన్‌లో మీరు పైన పేర్కొన్న మహారాజశ్రీ కోర్టుకి హాజరు కావడం లేదు. పై నెంబరు పిటిషన్ మీ హాజరు నిమిత్తం తేది 12-12-2025 నాటికి వాయిదా వున్నది. కనుక మీరు **తేది 12-12-2025న ఉ॥ 10-30 గం॥లకు** పైన ఉదహరించిన కోర్టులో మీరు వ్యక్తిగతంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెనని లేని యెడల పై పిటిషన్‌లో మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

ఎన్.సురేష్ కుమార్
అడ్వకేట్, విజయనగరం,
సెల్ : 9440897327

స్టిక్కర్లు వద్దు... కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వండి

- ఇండ్ల స్థలాల విషయంలో ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
- హెల్త్ కార్డులను పునరుద్ధరించాలి
- హెచ్ యూజె (టిడబ్ల్యుజేఎఫ్) కార్యవర్గం డిమాండ్

ప్రజాశక్తి బి కల్చరల్

స్టిక్కర్ల విధానం బంద్ చేసి జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టిడబ్ల్యుజేఎఫ్) కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అక్రెడిటేషన్ కార్డుల గడువు ముగిసి 18నెలలు కావస్తున్నా.. ఇప్పటికీ పొడిగింపు స్టిక్కర్లతోనే సమాచార శాఖ కాలం గడుపుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ అక్రెడిటేషన్ పాలసీని ప్రకటించకపోవడం జర్నలిస్టుల పై ప్రభుత్వానికున్న వైఖరికి నిదర్శనమని హెచ్ యూజే కార్యవర్గం పేర్కొంది.

శుక్రవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభ లో హెచ్ యూజే అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్ అధ్యక్షతన ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. వత్తిపరంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలపై నాయకులు కూలంకుషంగా చర్చించారు.

జర్నలిస్టులకు ఇండ్ల జాగాల విషయంలో ప్రభుత్వం సానుకూల దక్పథంతో ఉన్నప్పటికీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య జటిలమైందనీ, ఈ నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు లేకుండా జర్నలిస్టులకు న్యాయం చేసేలా ప్రత్యేక పాలసీ తీసుకురావాలని హెచ్? యూజే కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యచికిత్సలు అందేలా హెల్త్ కార్డులను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది.

సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడబ్ల్యుజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు, అడ్ హక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి హెచ్?యూజే నాయకులు కషి చేయాలన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. జనవరి మొదటి వారంలోనే హెచ్ యూజే నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించుకోవాలనీ, ఆ దిశగా కార్యవర్గం పని చేయాలని ఆకాంక్షించారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గుడిగ రఘు మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను రద్దు చేసి కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హెచ్?యూజే అధ్యక్షుడు బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం దష్టి సారించి వాటిని పరిష్కరించాలని కోరారు.

హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి జగదీశ్వర్ మాట్లాడుతూ.. డిసెంబర్ చివరి వారంలో సంఘం మహాసభ నిర్వహిస్తామని చెప్పారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలపై హెచ్ యూజే, టీడబ్ల్యూజేఎఫ్ సంఘాలు మాత్రమే చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని అన్నారు. సంఘ నిర్మాణం,సభ్యత్వాలు,ఇతర అంశాలను హెచ్ యు జె కోశాధికారి బి. రాజశేఖర్. వివరించారు.

సంఘ నియమాలను అతిక్రమించిన సభ్యుడు మామిడి సోమయ్య ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇటీవల కాలంలో మతిచెందిన జర్నలిస్టులకు సంతాప సూచకంగా సమావేశం ప్రారంభంలో కార్యవర్గం రెండు నిమిషాలు మౌనం పాటించింది. సమావేశానికి టీడబ్ల్యూజేఎఫ్? రాష్ట్ర నాయకులు సలీమా, రాధిక, నిరంజన్, హెచ్ యూజే నాయకులు మధుకర్, రమేష్, బాలు, నిస్సార్, లలిత, విజయ, ప్రశాంత్, రేణయ్య, లక్ష్మణ్? రావు, రాజేశ్, మాధవ రెడ్డి, కాలెబ్, సర్వేష్, శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

HYPERSOFT TECHNOLOGIES LIMITED
CIN: L62010TG1983PLC003912
Registered Office: Unit 117, 1st Floor Techno-1 Sy. No. 86, 87(P), 88(P), 88/1, Raidurg, Serilingampally Mandal, Ranga Reddy, Madhapur, Hyderabad, Shaikpet, Telangana, India, 500081. **Website:** www.hypersoftindia.com
Email: info@hypersoftindia.com, **Ph:** 8143858084

వీడియో కాన్ఫరెన్సింగ్(విసీ)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా నిర్వహించబడు కంపెనీ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క ఇజిఎం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("ఎంసిఏ") మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్") యొక్క వర్తించే నిబంధనలతో జారీచేసిన 22 సెప్టెంబర్, 2025న జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.03/2025 ప్రకారం, జనరల్ సర్క్యులర్ నెం.09/2024, తేది.19 సెప్టెంబర్, 2024 ప్రకారం మరియు సెజనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది.8 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది.5 మే, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.10/2022 తేది.28 డిసెంబర్, 2022తో చదవగల సెక్యూరిటిస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్"), కంపెనీల చట్టం,2013లోని వర్తించు నియమాలు మరియు అందులోని రూల్స్ ("చట్టం") అనుసరించి ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరులేకుండా వీడియో కాన్ఫరెన్సింగ్ ('వీసి')/ ఇతర ఆడియోవిజువల్ మీన్స్ ('ఓఏవిఎం') ద్వారా కంపెనీయొక్క సభ్యుల అసాధారణసర్వసభ్య సమావేశం ('ఇజిఎం') **శనివారం, 20 డిసెంబర్, 2025న ఉ.10.30గం.లకు (ఐఎస్టీకి)** నిర్వహించబడును. సభ్యులు విసి/ఓఏవిఎం ద్వారా మాత్రమే ఇజిఎంకి హాజరు కాగలరు మరియు పాల్గొనగలరు. వీసి/ఓఏవిఎం ద్వారా ఇజిఎంకి హాజరయ్యే సభ్యులను చట్టంలోని సెక్షన్ 103 ప్రకారం కోరం లెక్కించడానికి పరిగణలోకి తీసుకోబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్లకు అనుగుణంగా, కంపెనీ 21 నవంబర్, 2025 శుక్రవారం వరకు డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసుకున్న సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా మాత్రమే ఇజిఎం నోటీసును శుక్రవారం, 28 నవంబర్, 2025న పంపింది.

ఇజిఎం నోటీసును కంపెనీ వెబ్‌సైట్: www.hypersoftindia.com లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

ఇజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్ 2014లోని రూల్ 20తోచదవగల చట్టంలోని సెక్షన్ 108, లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 44 మరియు సెక్రటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ప్రకారం, ఇజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం("రిమోట్-ఓటింగ్") మరియు ఇజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా ఓటింగ్ సౌకర్యం ('ఇ-ఓటింగ్') అందించడానికి కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") సేవలను నియమించింది.

ఇ-ఓటింగ్ కొరకు కటాఫ్ తేది	శనివారం, 13 డిసెంబర్, 2025
రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	బుధవారం, 17 డిసెంబర్, 2025 ఉ.09.00 గంటలకు (ఐఎస్టీకి)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	శుక్రవారం 19 డిసెంబర్, 2025 సా.05.00 గంటలకు (ఐఎస్టీకి)

వీసి/ఓఏవిఎం ద్వారా ఇజిఎంకి హాజరై రిమోట్ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సభ్యులు ఇజిఎం సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హులు. ఇజిఎంకి ముందు రిమోట్ఇ-ఓటింగ్ ద్వారా ఓటువేసిన సభ్యులు కూడా ఇజిబఎఅఉకి హాజరు కావచ్చు మరియు పాల్గొనవచ్చు కానీ మళ్ళీ ఓటువేసే హక్కు ఉండదు. దీని ప్రకారం, సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇజిఎం వద్ద ఇ-ఓటింగ్ ద్వారా నోటీసులో పేర్కొన్న సూచనలను అనుసరించి తమ ఓట్లను వేయవచ్చు. సభ్యుడు తీర్మానంపై ఓటు వేసిన తర్వాత, దానిని తరువాత మార్చడానికి అతనికి/ఆమెకు అనుమతి ఉండదు.

ఇజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు ఇ-ఓటింగ్‌ను నిష్పాక్షికంగా మరియు పారదర్శకంగా పర్యవేక్షించడానికి స్క్రూటినైజర్‌గా వ్యవహరించడానికి శ్రీ సూర్య ప్రకాష్ పెరుమాళ్ళ, ప్రొప్రైటర్, మెసర్స్ ఎస్‌పిపి & అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీస్ (మెంబర్‌షిప్ నెం.ఎఫ్9072, సిపి నెం.11142) ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీని కంపెనీ నియమించింది. ఇజిఎం ముగిసిన రెండు పని రోజులలోపు ఇ-ఓటింగ్ ఫలితాలను ప్రకటిస్తారు. స్క్రూటినైజర్ నివేదికతో పాటు ప్రకటించిన ఫలితాలను స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేస్తారు మరియు కంపెనీ వెబ్‌సైట్: **www.hyper softindia.com** మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: **www.evotingindia.com** లో ఉంచుతారు.

సిడిఎస్ఎల్ అందించిన వీసి/ ఓఏవిఎం సౌకర్యం ద్వారా సిడిఎస్ఎల్ యొక్క రిమోట్ ఇ-ఓటింగ్ లాగిన్ క్రెడెన్షియల్స్ ఉపయోగించి మరియు నోటీసులో పేర్కొన్న సూచనలను అనుసరించడం ద్వారా సభ్యులు ఇజిఎంకు హాజరు కాగలరు.

కంపెనీ షేర్లను కొనుగోలుచేసి, నోటీసు పంపిన తర్వాత కంపెనీ సభ్యుడిగా మారిన మరియు కటాఫ్ తేదీ అనగా శనివారం, 13 డిసెంబర్, 2025 నాటికి షేర్లను కలిగిఉన్న ఏ వ్యక్తి అయినా **helpdesk.evoting@cdslindia.com**కు అభ్యర్థన పంపడం ద్వారా లాగిన్‌ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు. అయితే, అతను/ఆమె రిమోట్ ఇ-ఓటింగ్ కోసం సిడిఎస్ఎల్‌లో ఇప్పటికే నమోదుచేసుకున్నట్లయితే, అతను/అమె ఓటు వేయడానికి తన ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.

ఇజిఎంకి ముందు లేదా సమయంలో సహాయం అవసరమైన సభ్యులు, **helpdesk.evoting@cdslindia.com** కు మెయిల్ ద్వారా అభ్యర్థన పంపడం ద్వారా లేదా 022-23058542/43 పై కాల్ చేయడం ద్వారా సిడిఎస్ఎల్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చు. అదనంగా, సభ్యులు **rta@cilsecurities.com** కు మెయిల్ పంపడం ద్వారా సిఐఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వారిని కూడా సంప్రదించవచ్చు.

ఇజిఎం నోటీసులో పేర్కొన్న అన్ని గమనికలను మరియు ముఖ్యంగా ఇజిఎంలో చేరడానికి సూచనలు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా ఇజిఎం సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటువేసే విధానాన్ని సభ్యులు జాగ్రత్తగా చదవాలని అభ్యర్థించారు.

హైపర్‌సాఫ్ట్ టెక్నాలజీస్ లిమిటెడ్ కోసం
సం/-
మనోహర్ రెడ్డి పాండి
కంపెనీ సెక్రటరీ మరియు కంప్లైయన్స్ ఆఫీసర్
Membership. No.: A35524

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 28 నవంబర్, 2025

దేశ వినాశనానికే లేబర్ కోడ్‌లు

- దీనికి వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం చేస్తుంది?
- చింతల భూపాల్‌రెడ్డి సంతాప సభలో బి వెంకట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశ వినాశనానికే మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తెచ్చిందని, కార్మికుల హక్కులను కాలరాస్తూ.. 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. కంపెనీ కమ్యూనల్ కోడ్‌లు కార్మికులకు మరణ శాసనాలుగా మారనున్నాయని చెప్పారు. చౌటుప్పల్‌లో చింతల భూపాల్‌రెడ్డితో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. తాను ఎస్‌ఎఫ్‌ఐలో పని చేస్తున్నప్పటి నుంచి ఆయన గురించి తెలుసన్నారు. సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శివర్గ సభ్యులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి సంతాప సభ శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ అధ్యక్షతన జరిగింది. భూపాల్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. ఉద్యమ నాయకులు చనిపోతే ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు. పుట్టుక.. చావు సహజమే అయినప్పటికీ బతికున్నంత కాలం ఎవరి కోసం పని చేశామన్నదే ముఖ్యమన్నారు. భూపాల్‌రెడ్డి తుది శ్వాస విడిచే వరకు పార్టీ నిర్మాణంతోపాటు ప్రజల పక్షాన పని చేశారని గుర్తు చేశారు. ఖమ్మంలో సామినేని రామారావు బతికి ఉంటే గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలువలేమని కాంగ్రెస్ గుండాలు ఆయనను హత్య చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం ఏర్పడిందని చెప్పారు. హత్య రాజకీయాలను ప్రజాతంత్ర వాదులు ఖండించాలన్నారు. చింతల భూపాల్ రెడ్డి ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించడం ద్వారానే అమరుల ఆశయాలు నెరవేరుతాయని చెప్పారు. కమ్యూనిస్టులకు ఓట్లు తగ్గొచ్చు, సీట్లు తగ్గొచ్చు కానీ వాళ్లు ఉండాలబ్బా.. అనుకునే వాళ్లు ఇంకా అనేకమంది ఉన్నారని అన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లు ముఖ్యం కాదు ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని కేరళ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. ఆ మేరకు రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. ఈ విషయంపై తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. పైకి మాత్రమే కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నట్టు నటిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం మళ్లీ మూడు నల్ల చట్టాలను తెచ్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీ యజమానులకు దోచిపెడుతూ రైతులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభలో మాట్లాడుతున్న బి వెంకట్

ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేష్, మాటూరు బాలరాజ్, బూరుగు కృష్ణారెడ్డి, జి.శ్రీనివాస చారి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జన ద్వారానే రాజ్యాధికార సాధన

- సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయకుమార్
- టిపిఎస్‌కె ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జ్ఞాన సముపార్జన ద్వారానే రాజ్యాధికార సాధన జరుగుతుందని అందరికన్నా ముందే సిద్ధాంతికరించినవారు జ్యోతిరావు పూలే అని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్ అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం(టీపీఎస్‌కే) ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి వినయకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. చదువు మూలంగానే సమాజంలో బ్రాహ్మణాధిపత్యం స్థిర పడిందని పూలే విషదీకరించారని తెలిపారు. అందుకే తమ ఆధిపత్యానికి ఎక్కడా నష్టం జరగకుండా ఉండేందుకు కొందరు మనుస్మృతిని పగడ్బందీగా పాటించి, మరెవ్వరికీ చదువు ఒంటబట్టకుండా శతాబ్దాలుగా అడ్డుకున్నారన్నారు. కులాలుగా, వర్ణాలుగా సమాజాన్ని విభజించి తమ ఆధిపత్యాన్ని కొనసాగించారని తెలిపారు. ఈ ఆధిపత్యాన్ని, బానిస భావ జాలాన్ని చదువు ద్వారానే శూద్ర కులాల వారు ఎదుర్కోవాలని పూలే బోధించారని గుర్తు చేశారు. జ్ఞానరాహిత్యం వల్లే శ్రామిక జనం బానిసత్వంలోకి నెట్టివేయబడ్డారని చెప్పారన్నారు.భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పూలే చీకటి దొంతరుల్లో నక్షత్రాల పందిరి వేసినవారని, లోయల్లో కునారిల్లుతున్న స్త్రీని పర్వత శిఖరాగ్రాన నిలబెట్టినవారని చెప్పారు. మతోన్మాద అగ్ని శిఖల్లో దగ్ధమవుతున్న మహిళను రక్షించి విద్యా కిరీటం పెట్టినారని, పితృస్వామ్య ఆధిపత్యాన్ని ఎదిరించి మాతృస్వామ్యాన్ని స్థాపించిన నిర్మాత అని అన్నారు. మనుస్మృతి విష కౌగిలి నుంచి బహుజనులను విముక్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం రాజయ్య, ఎన్ వేణుగోపాల్, కందుకూరి రజిత, కవిత, ఇందిరా, పోటీ పరీక్షల విద్యార్థులు, యూనివర్సిటీ స్కాలర్స్ పాల్గొన్నారు.

రిటైర్డ్ బ్యాంక్ అధికారికి సైబర్ నేరస్థుల కుచ్చుటోపీ

- ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ.51,23,000 దండుకున్న వైనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రిటైర్డ్ బ్యాంక్ అధికారికి సైబర్ నేరస్థులు కుచ్చు టోపీ పెట్టారు. ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ.51,23,000 దండుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట్‌కు చెందిన వ్యక్తి బ్యాంక్‌లో పని చేసి ఉద్యోగ విరమణ పొందాడు. తన ఫేస్‌బుక్ ఖాతాలో ఐపిఒ అడ్వర్‌టైజ్ మెంట్‌ను గమనించాడు. అందులో ఇచ్చిన వివరాల మేరకు ఒక లింక్‌ను క్లిక్ చేశాడు. వెంటనే ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ నుంచి గోషన్ యాదవ్‌ను మాట్లాడుతున్నానని ఓ వ్యక్తి పరిచయం చేసుకున్నాడు. లాభదాయకమైన పెట్టుబడులతోపాటు ఐపిఒ గురించి మార్గదర్శకాలు ఇస్తామని చెప్పాడు. అది నమ్మిన బాధితుడు మొదటగా రూ.8 వేలు ఇన్వెస్ట్ చేశాడు. అందుకు లాభాలొచ్చాయని, సైబర్ నేరస్థుల వెబ్‌సైట్‌లో గ్రో, టెన్నిండ్ షేర్లను (నకిలీ) కేటాయించినట్టు నమ్మించారు. వారి మాటలను నమ్మిన బాధితుడు దశలవారీగా రూ.51,23,000 ఇన్వెస్ట్ చేశాడు. మొత్తం రూ.1,30,58,899.80 లాభాలొచ్చాయని నమ్మించారు. అయితే, వాటిని తీసుకోవాలంటే మరికొంత డబ్బులు పెట్టుబడి పెట్టాలనడంతో బాధితునికి అనుమానం వచ్చింది. మోసపోయినట్టు గుర్తించి సిసిఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఆన్‌లైన్ మోసాల భారినపడొద్దని పోలీసులు సూచించారు. నకిలీ ప్రీ-ఐపిఒ పెట్టుబడి, ట్రేడింగ్ మోసాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

బడి పిల్లలకు పురుగుల అన్నమా?

- మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బడి పిల్లలకు పురుగుల అన్నం పెట్టిన ఘటనపై మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ గురుకులాలంటూ డబ్బా కొట్టుకునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టాలని సూచించారు. నిరంతరం సమీక్షలు చేస్తానన్న సీఎం మాటలేమయ్యాయని ప్రశ్నించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులు ఎక్కడికి పోయాయని తెలిపారు. విద్యాశాఖపై ఎన్ని సార్లు సమీక్షలు చేశారు, కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారని అడిగారు. సీఎం మాటలకు విలువ లేదనీ, ఆచరణకు దిక్కులేదని పేర్కొన్నారు. బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులు పురుగులన్నం వద్దంటూ రోడ్లెక్కి నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. బడి పిల్లలకు సరిగ్గా అన్నం పెట్టలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఉండి ఏం లాభమని తెలిపారు.

బలహీన వర్గాల బద్ధ శత్రువు బిజెపి

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తోందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు విమర్శించారు. జ్యోతిబా పూలే ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. హైదరాబాద్ అంబర్‌పేటలో జ్యోతిబా పూలే విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నివాళు లర్పించారు. అనంతరం కెవిపిఎస్ నగర కార్యదర్శి బిట్ర సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్కైలాబ్‌బాబు మాట్లాడారు. అందరికీ విద్య అందించాలనే పూలే లక్ష్యాలకు విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి సర్కారు వ్యవహరిస్తోందని, నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను ధనిక వర్గాలకు మాత్రమే పరిమితం చేస్తున్నదని అన్నారు. బలహీన వర్గాల ప్రధానమంత్రిగా చెప్పుకునే మోడీ, నిజంగా బలహీన వర్గాలకు ఎంత శాతం నిధులు కేటాయిస్తున్నారో వెల్లడించాలన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో కూడా బిజెపి అడ్డంకిగా మారిందన్నారు. పూలేఆశయాల సాధనకు నేటి సమాజం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల సాధన ఉద్యమాన్ని చేపట్టడం ద్వారా పూలే ఆశయాలు ముందుకు సాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎం.మహేందర్, బి.సుబ్బారావు, డి.వెంకటయ్య, జనార్దన్, మల్లేష్, ఆంజనేయులు, మాధవ్, కిషన్, అర్జున్, సిఐటియు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు, ఎస్ఎఫ్ఐ జోన్ కన్వీనర్ నాగేందర్ పాల్గొన్నారు.

కళ్యాణ శ్రీనివాసం రూపకం దృశ్య కావ్యం

ప్రజాశక్తి కల్చరల్

మహా విష్ణువు భూలోకంలో తెలుగు వారి ఇలవేలుపు శ్రీ వెంకటేశ్వరుడుగా అవతరించి మానవ జన్మలో ఉన్న బాధలను అనుభవించి పద్మావతిగా అవతరించిన లక్ష్మీ దేవిని వివాహం చేసుకోవడం కళ్యాణ శ్రీనివాసం నృత్య రూపకం కథ. శ్రీనివాస కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ 45 వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రఖ్యాత నాట్య గురువు పద్మశ్రీ శోభా నాయుడు కుమార్తె ,శిష్యురాలు సాయి శివ రంజని నాయుడు తన శిష్య బృందంతో కలిసి కల్యాణ శ్రీనివాసం నృత్య రూపకం దృశ్య కావ్యంలా ప్రదర్శించారు. ప్రఖ్యాత గీత స్వర రచయిత బాలాంత్రపు రజనీకాంత రావు రచించగా కె సూర్య ప్రకాశ రావు సంగీతం సమకూర్చిన కళ్యాణ శ్రీనివాసం గతంలో శోభానాయుడు నృత్య రూప కల్పనలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు . అదే ఒరవడిని అందుకుని శివ రంజనీ నాయుడు పద్మావతిగా తొలి ప్రదర్శన చేశారు. శివ రంజని శిష్య బృందం గజ్జె పూజలో జతి స్వరం నర్తించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నటుడు తనికెళ్ల భరణీ ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ తల్లి శోభా నాయుడు నాట్య కౌశలం పుణికి పుచ్చుకుని శివ రంజని నర్తనం అభినయంలో తొలి ప్రదర్శనలోనే పరిణతి చూపారని అభినందించారు.

సమాజాభివృద్ధిలో సైన్స్ పాత్ర అజరామరం

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజరాజ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమాజాభివృద్ధి సాధించడంలో సైన్స్ పాత్ర అజరామరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజరాజ అన్నారు. సైన్స్‌తోనే సమాజం దినదినాభివృద్ధి చెందుతోందని, సైన్స్ లేకుంటే సమాజ మనుగడే లేదని చెప్పారు. సమాజాభివృద్ధిలో శాస్త్రజ్ఞులు, విజ్ఞానవేత్తల కృషి ఎంతో ఉందన్నారు. సైన్స్ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలని చెప్పారు. జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనివాసనగర్ వెస్ట్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. 200 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం నిర్వహించిన రాతపరీక్షలో నాలుగు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు.

సిఎస్‌సిఎంబి రీసెర్చ్ స్కాలర్ ఆదిత్య ఉంద్రే మాట్లాడుతూ.. ప్రశ్నించేతత్వం సమాజ గతిని మార్చగలదని చెప్పారు. విద్యార్థులు ప్రశ్నించడం మానొద్దని సూచించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చంద్రయ్య మాట్లాడుతూ.. పాఠ్యాంశాల నుంచి జీవపరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం అత్యంత విచారకరమని, ఇది విద్యార్థులను మూఢనమ్మకాల దిశగా నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్స్‌కు నిధులు తగ్గిస్తూ.. సైన్స్ కాంగ్రెస్‌లను నిర్వహించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ "కథలు- సైన్స్- మూఢవిశ్వాసాలు" అనే అంశంపై విద్యార్థులను ఆలరించారు.

ప్రముఖ రచయిత నాగసూరి వేణుగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మూఢవిశ్వాసాలను విడనాడాలని, చిన్నప్పటి నుంచి సైన్స్‌ను మక్కువ చేసుకోవాలని సూచించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు, ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం

జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. జిల్లా స్థాయి విజేతలుగా గవర్నమెంట్ ఇంగ్లిష్ మీడియం: జెడ్పీ హైస్కూల్, రామంతపూర్, తెలుగు మీడియం: జెడ్పీ హైస్కూల్, అమీర్‌పేట్ నెంబర్ వన్, రెసిడెన్షియల్ స్కూల్స్: టీజీఎస్‌డబ్ల్యూఆర్ బాయ్స్, గౌలిదొడ్డి, ప్రయివేటు ఇంగ్లిష్ మీడియం: సెయింట్ ఆన్స్ హైస్కూల్ (రామ్‌నగర్) నిలిచి రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు అర్హత సాధించాయి. బహుమతి ఉత్సవాలకు కావలసిన ఆర్థిక సహకారాన్ని ప్రొఫెసర్ త్రిలోత్తంరెడ్డి కొలను అందించారు.

ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం.భరత్, కార్యదర్శి ఎం.రవీంద్రబాబు, నాయకులు లింగస్వామి, ఎన్.శ్రీనివాస్, వి.రాహుల్, కె సూర్యనారాయణ, శాంతి ఇషాన్, శ్రీనివాస్ గౌడ్, వై యాదగిరి, జి రాజశేఖర్ సాయి, రసూల్, చి చంద్రశేఖరరావు, టి విద్యాసాగర్ పాల్గొన్నారు.

గుర్తులొచ్చేశాయ్..!

సర్పంచ్, వార్డు మెంబర్ల చిహ్నాలు ఫైనల్
గ్రామీణులకు అర్థమయ్యేలా సింబల్స్
బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థి పేరు, చిహ్నం
సర్పంచ్‌లకు 30, వార్డుమెంబర్లకు 20 గుర్తులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. ఎన్నికల రిజర్వేషన్లపై పలువురు హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయింది. ఎన్నికలు నిర్వహించాల్సిందేనని కోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇక ఎలాంటి సంకోచం లేకుండా ఆశావహులు బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్ల ప్రక్రియ కూడా జోరుగా సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో జరిగే పంచాయతీ ఎన్నికలకు ఈవీఎంలను కాకుండా బ్యాలెట్ పత్రాలను వినియోగిస్తారు. అలాగే పార్టీలకతీతంగా జరిగే ఎన్నికలు కాబట్టి రాజకీయ పక్షాల సింబల్స్ బ్యాలెట్ పేపర్లపై ఉండే అవకాశం లేదు. ఈ ఎలక్షన్ల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక గుర్తులను ఎంపిక చేసింది. సర్పంచ్, వార్డుమెంబర్లకు వేర్వేరుగా గుర్తులను కేటాయించారు.

సర్పంచ్‌లకు 33.. వార్డుమెంబర్లకు 20 గుర్తులు

రాష్ట్రవ్యాప్తంగా 12,728 గ్రామపంచాయతీల్లో ఎన్నికల్లో నిర్వహిస్తున్నారు. ఇందు కోసం మొత్తం 50 గుర్తులను ఎన్నికల కమిషన్ ఎంపిక చేసింది. సర్పంచ్ అభ్యర్థుల కోసం 33 గుర్తులు కేటాయించగా.. వార్డుమెంబర్ల కోసం 20 గుర్తులను కేటాయించారు. అదనంగా అభ్యర్థులు బరిలో నిలిచితే కూడా ఆ సంఖ్యను బట్టి మరికొన్ని గుర్తులను కూడా కేటాయించేందుకు వీలుగా ఎంపిక చేశారు. ఎవరికి ఏ గుర్తనేది నామినేషన్ల ఘట్టం ముగిశాక, ఫైనల్‌గా బరిలో నిలిచిన అభ్యర్థులకు డ్రా తీసి ఎన్నికల సంఘం అధికారులు గుర్తులను కేటాయిస్తారు. అందరికీ స్పష్టంగా కనిపించేలా అభ్యర్థి పేరు, గుర్తు బ్యాలెట్ పత్రాలపై ముద్రిస్తున్నారు. సర్పంచ్‌లకు గులాబీ, వార్డుమెంబర్లకు వైట్ బ్యాలెట్‌పై ఈ గుర్తులు ఉంటాయి. ఎవరికి ఏ పార్టీ సపోర్టు చేసినా గుర్తులు మాత్రమే ఇవే ఉంటాయి. ఇప్పటికే ఆయా గుర్తులను ఎంపిక చేసుకొని ఫ్లెక్సీ షాప్స్ నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారు.



సర్పంచ్ అభ్యర్థుల సింబల్స్ ఇవే..

సర్పంచ్ అభ్యర్థుల కోసం 30 గుర్తులను ఎంపిక చేశారు. వీటిలో ఉంగరం, కత్తెర, బ్యాట్, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్ పేస్ట్, స్పానర్, కప్పుసాసర్, విమానం, బంతి, షటిల్, కుర్చీ, వంకాయ, బ్లాక్‌బోర్డు, కొబ్బరికాయ, మామిడికాయ, సీసా, బక్కెట్, బుట్ట, దువ్వెన, అరటిపండు, మంచం, పలక, టేబుల్, టార్చిలైట్, బ్రష్, క్యారెట్, గొడ్డలి, గాలి బుడగ, బిస్కట్, వేణువు (ఫ్లూట్), ఫోర్కు, చెంచా గుర్తులు కేటాయించారు. వీటితో పాటు నోటా గుర్తు ఉంటుంది. ఇందులో ఏ ఊర్లో ఏ గుర్తులు వస్తాయో.. నామినేషన్ల ఘట్టం ముగిశాక ఫైనల్‌గా బరిలో నిలిచిన అభ్యర్థులకు డ్రా ద్వారా వీటిని కేటాయిస్తారు.

వార్డుమెంబర్ల కోసం..

ఇక వార్డుమెంబర్ల కోసం 20 గుర్తులను ఎన్నికల కమిషన్ ఎంపిక చేసింది. వీటిలో జగ్గు, గౌను, గ్యాస్‌పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బాల్, బీరువా, కీసుపిట్ట (విజిల్), కుండ, డిష్ యాంటీన, గౌర, మూకుడు, కేతిరి (కేటిల్), విల్లు-బాణం, ఎనవలప్ కవర్, హాకీ కర్ర బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పోస్టుడబ్బా, విద్యుత్ స్తంభం గుర్తులను కేటాయించారు. నోటా గుర్తు కామన్‌గా ఉంటుంది.

పంచాయతీ ఎన్నికలపై స్టే విధించలేం : హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దష్టికి తీసుకెళ్లారు. బీసీల్లో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని వారు కోరారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం పునరంకితం కావాలి

- ఎంపి డాక్టర్ కె లక్ష్మణ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఎన్నో దశాబ్దాలుగా బిసిలకు అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణ వచ్చిన తర్వాత కూడా బిసిలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రులెవరూ ప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బల్దియాలో మున్సిపాలిటీల విలీనం అభ్యంతరకరం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం 20 మున్సిపాలిటీలను, ఏడు మున్సిపల్ కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి)లో విలీనం చేయడం అభ్యంతరకరమని బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్‌రావు తెలిపారు. విలీన నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ కార్తీకరెడ్డి, రాష్ట్ర మీడియా కమిటీ ఇన్‌చార్జి ఎన్‌వి సుభాష్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ శంకర్‌యాదవ్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు రాధాధీరజ్‌రెడ్డి, నర్సింహారెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జిహెచ్‌ఎంసి పరిధిని పెంచేందుకు, గ్రేటర్ బయట ఔటర్ రింగ్ రోడ్డుకు లోపల ఉన్న మున్సిపాలిటీలకు జిహెచ్‌ఎంసిలో విలీనం చేసి మహానగరంగా మార్చాలంటూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం వికేంద్రీకరణ అవసరమన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలకు తీవ్రమైన నష్టమని చెప్పారు. ఏడాది క్రితమే ఆయా గ్రామాలను మున్సిపాలిటీలను కలిపారనీ, ఇంతలోనే వాటిని కార్పొరేషన్‌లో విలీనం చేయడమేంటని ఆయన ప్రశ్నించారు.

సొంత మొబైల్స్‌తో చలానాలు వేస్తున్నారా....?

- హోంశాఖకు హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసుల చలాన్ల పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు వేసిన విధానంపై హైకోర్టు సీరియస్ అయింది. మొబైల్ ఫోన్లతో ఫొటోలు తీసి చలాన్ వేస్తున్నారని పిటిషనర్ రాఘవేంద్ర చారి పేర్కొన్నారు. పోలీసులు సొంత మొబైల్ ఫోన్ల ద్వారా తనకు మూడు చలాన్లు వేసినట్టు కోర్టుకు తెలిపారు. దీంతో రాష్ట్ర హోంశాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ట్రాఫిక్ చలాన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో ట్రాఫిక్ ఉల్లంఘనలను పేర్కొంటూ చలానా జారీ అయ్యే వ్యవస్థను అభివద్ధి చేయాల్సి ఉందనీ, ఆ మేరకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను డిసెంబరు 9వ తేదీకి వాయిదా వేసింది.

రండి.. ఉజ్వల తెలంగాణలో భాగస్వామ్యంకండి

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తరలి రండి- ఉజ్వల తెలంగాణలో పాల్పంచుకోండి అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. డిసెంబర్ ఎనిమిది, తొమ్మిది తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ సమ్మిట్ నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నది. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని సిఎం ఎ రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. దేశ విదేశాలకు చెందిన దాదాపు మూడు వేల మంది ప్రముఖులను ప్రభుత్వం ఈ సదస్సుకు ఆహ్వానిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, టెక్నాలజీరంగ ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నారు.

టోనీ బ్లెయిర్ నుంచి ఆనంద్ మహీంద్రా దాకా

బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయిర్, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, ఆయా కంపెనీల అంతర్జాతీయస్థాయి సిఇఒలు సదస్సుకు హాజరుకానున్నారు. వివిధ రంగాల ప్రముఖులను సదస్సుకు ఆహ్వానించేందుకు స్వయంగా సిఎం పేరిట ప్రభుత్వం ఆహ్వాన లేఖలను పంపిస్తున్నది.

ఆహ్వాన సందేశం

'వికసిత్ భారత్ 2047 జాతీయ వద్ధి లక్ష్యాలకు అనుగుణంగా మా ప్రజా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంటును తయారు చేసింది. ఆర్థిక వద్ధి, అన్ని రంగాల ప్రగతి, అన్ని వర్గాల సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. ఈ లక్ష్యాలను.. మా ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..' అనే ఆహ్వాన సందేశంతో ఈ లేఖలు పంపించారు.

పముఖుల్లో మరికొందరు

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజవంశానికి చెందిన షేక్ తారిక్ అల్ ఖాసిమీ, రాస్ అల్ ఖైమా, డాయిచ్ బోర్స్ గ్రూప్ హెడ్ లుడ్విగ్ హెయిన్జెల్మాన్, ఎర్రిషన్ వ్యవస్థాపక భాగస్వామి డబ్ల్యు విన్స్‌టన్, మాండల్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సీఈఓ బెనెట్ నియోతో పాటు పలు టెక్ కంపెనీల సిఇఒలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ ఫౌండర్లు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. తెలంగాణ ప్రగతి సంక్షేమాన్ని, అన్ని రంగాల్లో సాధించిన అభివద్ధిని ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఈ వేదికను అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచం నలుమూలాల నుంచి పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు గ్లోబల్ ఇన్నోవేషన్ దిశగా తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటిచెప్పాలని సంకల్పించింది.

మెస్సీ కిక్‌తో ముగింపు

రెండు రోజుల పాటు జరిగే సదస్సులో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను సిఎం ఆవిష్కరిస్తారు. ఈ నెల 13న ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లయనల్ మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు.